## 338 వ అధ్యాయం

# ٣٣٨ - بَابُ كَرَاهَةِ وَضْعِ الْيَدِ عَلَى الْخَاصِرَةِ فِي الصَّلَاةِ

# నమాజ్ చేసేటప్పుడు జబ్బల మీద చేతులు పెట్టటం అవాంఛనీయం

١٧٥٤ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نُهِيَ عَنِ الخَصْرِ فِي الصَّلاةِ. متفقٌ عليه.

1754. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) నమాజులో జబ్బలమీద చేతులు పెట్టుకోవటాన్ని వారించారు.

(బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని అమల్ ఫిస్సలాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

జబ్బలమీద చేతులు పెట్టుకోవటం అహంకారానికి నిదర్శనం. అందుకని నమాజులో జబ్బలమీద చేతులు పెట్టుకోరాదని వారించటం జరిగింది. నమాజులో వీలైనంత ఎక్కువగా అణకువ భావాన్ని ప్రదర్శించాలి. ఒకవేళ ప్రక్కల్లో నొప్పిగా ఉంటే అలాంటప్పుడు జబ్బలమీద చేతులు పెట్టుకోవటంలో తప్పులేదు.